ఈనాడు
epaper.eenadu.net



మెట్రోతో

# తగ్గేదెంత? పెరిగేదెంత?

**రెండోదశలో 10 నుంచి 19 శాతం వరకు ఎఫ్ఐఆర్ఆర్, ఈఐఆర్ఆర్‌లు**

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం మెట్రోరైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలంటే చాలా అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ట్రాఫిక్ అధ్యయనాలతోపాటూ ఫైనాన్షియల్ ఇంటర్నల్‌రేట్ ఆఫ్ రిటర్న్ (ఎఫ్ఐఆర్ఆర్), ఎకనమిక్‌రేట్ ఆఫ్ రిటర్న్(ఈఐఆర్ఆర్) వంటి అంశాలను లెక్కలోకి తీసుకుంటుంది. వీటన్నింటిని మదింపు చేశాకే మెట్రో డీపీఆర్‌లను ఆమోదించి.. ప్రాజెక్టుకు అనుమతి ఇస్తుంది.

**గణాంకాలు సానుకూలం!:** మెట్రోరైలు రెండోదశలోని ప్రతిపాదిత మార్గాల్లో ఎఫ్ఐఆర్ఆర్, ఈఐఆర్ఆర్ సానుకూలంగా ఉన్నట్లు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) కేంద్రానికి పంపిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 76.4 కి.మీ. ప్రాజెక్టుపై రూ.24,269 కోట్లు వెచ్చించి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తే ఏ మేరకు సంపద పెరుగుతుంది? ఎప్పుడు తిరిగి వస్తుంది? వంటి అంశాలను ఎఫ్ఐఆర్ఆర్‌లో మదింపు చేస్తారు. 8% పైన ఉంటే సానుకూలంగా ఉన్నట్లుగా పరిగణిస్తారు. విమానాశ్రయ కారిడార్‌లో 18.16% అత్యధికంగా, పాతబస్తీ కారిడార్‌లో 10.30% ఎఫ్ఐఆర్ఆర్ ఉంది. కాబట్టి కేంద్ర అనుమతిపై మెట్రో అధికారులు సానుకూలంగా ఉన్నారు.

## ఇంధనం, కాలుష్యం ఎంత తగ్గుతుంది?

మెట్రో ప్రాజెక్ట్ చేపట్టడం ద్వారా ఏమేరకు ప్రయోజనం కలుగుతుంది అనేది ఈఐఆర్ఆర్ తెలియజేస్తుందని మెట్రో అధికారులు తెలిపారు. మెట్రోలో ప్రయాణాల ద్వారా ఎంత మేరకు ఇంధనం ఆదా అవుతుంది? కాలుష్యం ఏ మేరకు తగ్గుతుంది? రవాణా పరంగా ఆదా అయ్యే సమయం ఎంత? పెరిగే ఉత్పాదకత ఎంత? వంటి అంశాలను ఈఐఆర్ఆర్‌లో చూస్తారని అధికారులు చెప్పారు. నాగోల్-విమానాశ్రయ కారిడార్, మియాపూర్-పటాన్‌చెరు మార్గాలతో ఎక్కువ ప్రయోజనం ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

| మార్గం | ఎఫ్ఐఆర్ఆర్ | ఈఐఆర్ఆర్ |
|---|---|---|
| నాగోల్-శంషాబాద్ విమానాశ్రయం | 18.16% | 19.58% |
| రాయదుర్గం-కోకాపేట | 12.69% | 14.69% |
| ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట | 10.30% | 14.72% |
| మియాపూర్-పటాన్‌చెరు | 13.66% | 16.98% |
| ఎల్బీనగర్-హయత్‌నగర్ | 14.03% | 14.82% |

Date : 10/12/2024 EditionName : GREATER HYDERABAD PageNo :